నమస్తే తెలంగాణ

మెదక్

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 15°

శనివారం 6, జనవరి 2018 | ntnews.com | పేజీలు 16
















ఆటోమేటిక్ ఇక అనవసరం

- 24 గంటలూ విద్యుత్ సరఫరా
- పూర్తయిన అన్ని ఏర్పాట్లు
- ఆటోమేటిక్ స్టార్టర్ల.. తొలగింపునకు ప్రభుత్వ విజ్ఞప్తి
- అవగాహన కల్పిస్తున్న అధికారులు

తూప్రాన్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేసింది. రైతులకు నాణ్యమైన కరంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నది.. ఈ నేపథ్యంలో రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలని కోరుతున్నది. ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల కలిగే నష్టాలను సమగ్రంగా వివరిస్తున్నది.. రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నది.. తూప్రాన్ విద్యుత్ సబ్ డివిజన్‌లో మొత్తం 8642 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు న్నాయి. తూప్రాన్‌లో 4363, మనోహరాబాద్‌లో 2053, శివ్వంపేటలో 6258, వెల్దుర్తిలో 5968 కనెక్షన్లున్నాయి. అనధికార కనెక్షన్లు రెట్టింపు ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. అనధికారికంగా నడుస్తున్న కనెక్షన్లన్నీ రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు



తీసుకుంటున్నారు. యాసంగి పంట నుంచి నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో అధికారులు కనెక్షన్ల రెగ్యులరైజ్ ప్రక్రియలో నిమగ్నమయ్యారు. నిరంతర విద్యుత్ సరఫరాకు మొదటి దశలోనే జిల్లాను ఎంపిక చేసిన అధికారులు నాలుగు నెలల పాటు వానాకాలం పంట నుంచే ట్రయల్ రన్ పేరుతో నిరంతర విద్యుత్ సరఫరా చేశారు. ఇక నుంచి శాశ్వతంగా నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయనున్నారు. ఈ క్రమంలో రైతుల నుంచి కూడా సంపూర్ణ సహకారం అందాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. లేకపోతే ఇబ్బందులు తప్పవనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని ప్రభుత్వం కోరుతుండడంతో రైతులు ప్రత్యామ్నాయం ఏమిటనేది ఆలోచిస్తున్నారు. ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుపై రైతులకు అవగాహన కల్పించాలనే ఆలోచనలో అధికారులున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో లాభాలు, ఆటోమేటిక్ స్టార్టర్ల వినియోగంతో కలిగే నష్టాలపై ఇప్పటికే ప్రభుత్వ పెద్దలు వివరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్న యోచనలో అధికారులున్నారు.



- నిరంతర విద్యుత్ సరఫరాతో ఆటోమేటిక్ స్టార్టర్ల బిగింపు ఇబ్బందికరం.
- విద్యుత్ సరఫరా కాగానే ఆటోమేటిక్ స్టార్టర్లు బిగించి ఉన్న బోరు మోటర్లు అన్నీ ఒకేసారి స్టార్ట్ అయి ఓవర్ లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫీజులు తెగిపోవడం.
- ట్రాన్స్‌ఫార్మర్ల మీద భారం పెరిగి కాలిపోవడం.
- విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు అయ్యే అవకాశాలుండడంతో మోటర్లు కాలిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
- మోటర్లు హీట్ అయి కాలిపోయే ప్రమాదం ఉంటుంది.
- ఆటోమేటిక్ స్టార్టర్ల వినియోగం వల్ల నీరు దుర్వినియోగమయ్యే అవకాశాలుంటాయి.
- పేద, మధ్య తరగతి వర్గాల రైతులు అసెంబుల్డ్ బోరు మోటర్లు ఎక్కువగా వినియోగిస్తుంటారు. దీంతో ఆ మోటర్లు ఎక్కువగా విద్యుత్ తీసుకుంటాయి. సాధారణ సామర్థ్యం కన్నా ఎక్కువ లోడ్ తీసుకోవడంతో విద్యుత్ వినియోగ భారం ఎక్కువగా ఉంటుంది. తక్కువ నీరున్న బోర్లు కూడా నిరంతరంగా నడుస్తుండడంతో భూగర్భ జలాలు తగ్గడంతో పాటు బోరు మోటర్లు కాలిపోయే ప్రమాదం పొంచి ఉంది.

రైతులు సహకరించాలి

శాశ్వత నిరంతర విద్యుత్ సరఫరాకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే ట్రయల్ రన్‌గా కొన్ని నెలల నుంచి సరఫరా చేస్తున్నాం. ఇకపై శాశ్వతంగా సరఫరా చేయనున్నాం. ఇందుకు రైతులు సహకరించాల్సి ఉంటుంది. ఆటోమేటిక్ స్టార్టర్లు యథావిధిగా కొనసాగిస్తే విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతాయి. రైతులు స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగిస్తే మరింత మంచి ఫలితాలు సాధించే అవకాశాలుంటాయి.

- రాధాకృష్ణారెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ, కాళ్లకల్

నేడు డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు

క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం

మెదక్, నమస్తే తెలంగాణ : నేడు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని డిప్యూటీ స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ స్పీకర్ క్యాంప్ కార్యాలయ పీఆర్వో జీవన్‌రావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 9 గంటలకు క్యాంప్ కార్యాలయానికి డిప్యూటీ స్పీకర్ చేరుకుంటారు. 9.15 గంటలకు జన్మదిన కేక్‌ను కట్ చేస్తారు. 10 గంటలకు రక్తదాన శిబిరాన్ని డిప్యూటీ స్పీకర్ ప్రారంభిచనున్నారు. అనంతరం పట్టణంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో డిప్యూటీ స్పీకర్ పాల్గొననున్నారన్నారు. అనంతరం ఏడుపాయల ఆలయంలో పూజలు నిర్వహించనున్నారు.మధ్యాహ్నం 12 గంటలకు హవేళిఘణపూర్ మండల కేంద్రంలో జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు. అక్కడి నుంచి రామాయంపేట, చిన్న శంకరంపేటల్లో జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్ళనున్నారు.

ఏడుపాయలలో టెండర్లు పూర్తి

పాపన్నపేట : ఏడుపాయల్లో నిర్వహించే మాఘ అమావాస్య, మహా శివరాత్రి జాతరల కోసం ఏడుపాయల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా చేయడం, చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడం కోసం శుక్రవారం టెండర్లు నిర్వహించగా రూ.3 లక్షల 75 వేలు పలికినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. చలువ పందిళ్ళ కోసం రూ.లక్షా 95 వేలు పలుకగా విద్యుత్ సరఫరా చేయడానికి రూ.లక్షా 80 వేలు పలికింది. టెంటు సరఫరా చేయడానికి అనుకున్న రీతిలో టెండర్ పలుకక పోవడంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ టెండర్ కార్యక్రమంలో ఏడుపాయల చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఈవో వెంకట కిషన్‌రావు, ఆలయ సిబ్బంది రవికుమార్, సూర్య శ్రీనివాస్, సిద్దిపేట శ్రీనివాస్‌తో పాటు ఇండోమెంట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపికలు

మెదక్, నమస్తే తెలంగాణ : జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో బాలికలు, మహిళలకు జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. నాగరాజు, సభ్యులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్ నాయక్, భాస్కర్, రూపేందర్, శ్రీనులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వయస్సుతో పరిమితి లేకుండా బాలికలు, మహిళలు ఈ ఎంపికలకు హాజరు కావొచ్చన్నారు. ఎంపికైన వారు జనవరి 9నుంచి 11వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9347344440, 9848662176 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 15°

మెదక్

శనివారం 6, జనవరి 2018

ntnews.com ntmedak.com

కల నెరవేరింది..

- జిల్లా ఏర్పాటు ప్రజల చిరకాలవాంఛ
- రూ.1800 కోట్లతో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి
- విద్య, వైద్యం, విద్యుత్, రోడ్లు, సాగు, తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ
- రూ.390 కోట్లతో 1609 చెరువుల మరమ్మతు
- రూ.816 కోట్లతో మెతుకుసీమలో రోడ్లకు మహర్దశ
- చురుగ్గా మెదక్ రైల్వేలైన్ నిర్మాణ పనులు
- 200 పడకల దవాఖానగా మెదక్ ప్రాంతీయ వైద్యశాల
- చిన్నశంకరంపేటలో కృషి విజ్ఞాన కేంద్రం
- తుదిదశకు మిషన్ భగీరథ పనులు
- సాగుకు నిరంతర కరెంటుతో తీరిన రైతుల కష్టాలు
- ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడి ■ నేడు ఆమె జన్మదినం

8



- హైదరాబాద్-నర్సాపూర్-మెదక్ రోడ్డు నాలుగు లేన్లుగా విస్తరణ
- రూ.444 కోట్లు విడుదల చేసిన జాతీయ రహదారుల సంస్థ
- త్వరలో భూసేకరణ పనులు ప్రారంభం
- ఇది పూర్తికాగానే టెండర్లు, ఆ తర్వాత పనులు షురూ
- విస్తరణతో నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలకు మహర్దశ
- నగరానికి సులువుకానున్న ప్రయాణం
- తొలగనున్న మూలమలుపులు.. తగ్గనున్న రోడ్డు ప్రమాదాలు
- రోడ్డు విస్తరణ ప్రకటనతో పెరిగిన భూముల క్రయవిక్రయాలు

9



నర్సాపూర్ -హైదరాబాద్ ప్రధాన రహదారి అటవీమార్గంలోని మూలమలుపు

నాలుగు వరుసలు
తీరనున్న వెతలు

రహదారి ఇరుకుగా ఉండి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే హైదరాబాద్-నర్సాపూర్-మెదక్ రహదారికి మంచిరోజులు వచ్చాయి. ఇప్పటివరకు రెండు వరుసలు ఉన్న ఈ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించడంతోపాటు జాతీయ రహదారిగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిధులు కూడా మంజూరు చేసింది. నగరశివారు అవుటర్ రింగ్ రోడ్డు నుంచి మెదక్ వరకు సుమారు 70 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు కేంద్రం గతనెల చివరివారంలో రూ.444 కోట్ల విడుదలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో త్వరలో భూసేకరణ పనులు ప్రారంభం కానున్నాయి. ఆ వెంటనే టెండర్లు ఖరారు చేసి విస్తరణ పనులు మొదలుపెట్టనున్నారు. నాలుగువరుసలు రోడ్డు పూర్తయితే సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని అనేక ప్రాంతాలకు రవాణా సౌకర్యం సులువు కానుంది. సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల, జిన్నారం, హత్నూర పారిశ్రామికవాడలతోపాటు జిల్లా కేంద్రమైన మెదక్‌కు రాకపోకలు సాఫీగా సాగనున్నాయి. ఎలాంటి అంతరాయాల్లేకుండా వెళ్లేలా రహదారిని విస్తరించనున్నారు. ప్రస్తుతం రోడ్డు ఇరుకుగా ఉండడం.. వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనికితోడు నర్సాపూర్ అటవీ ప్రాంతంలో రోడ్డు అనేక మూలమలుపులు ఉండడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. విస్తరణలో వంకరటింకర రోడ్లు కనుమరుగుకానున్నాయి. కాగా హైవే ప్రకటనతో నర్సాపూర్, కౌడిపల్లి, కొల్చారం మండలాలతోపాటు మెదక్ ప్రాంతంలో రియల్ భూం పుంజుకుంది. రోడ్ల పక్కన భూములు హాట్‌హాట్‌గా అమ్ముడుపోతున్నాయి.

- నర్సాపూర్,నమస్తే తెలంగాణ

విష్ణు స్ఫూర్తి..కావాలి వ్యాప్తి

స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్‌ను తొలగించిన యువరైతు



వెల్దుర్తి : సాగుకు నిరంతరాయంగా కరెంటు సరఫరా జరుగుతుండడంతో ఆటోమేటిక్ స్టార్టర్లతో పనిలేదు. గతంలో కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెల్వక స్టార్టర్లు అవసరముండేవి. ఇప్పుడా ఇబ్బంది లేకుండా ప్రభుత్వం 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నది. స్టార్టర్లను తొలగించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు రైతులు ఇప్పుడిప్పుడే స్టార్టర్లను తొలగించే పనిలో ఉన్నారు. వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్ గ్రామానికి చెందిన యువరైతు విష్ణు తన వ్యవసాయ పొలం వద్ద బోరుకు ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ స్టార్టర్‌ను శుక్రవారం తొలగించి పలువురు రైతులకు ఆదర్శంగా నిలిచాడు. తమవంతు బాధ్యతగా ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి ప్రభుత్వానికి అండగా నిలువాలని రైతులకు సూచిస్తున్నాడు.

ఆటోమేటిక్ ఇక అనవసరం

- వ్యవసాయానికి 24 గంటలూ విద్యుత్ సరఫరా
- ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు
- ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపునకు ప్రభుత్వ విజ్ఞప్తి
- స్టార్టర్లతో వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు
- త్వరలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం

2





NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

What is dimensional analysis?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th Senior inter

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- ⍰

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ---- ⍰

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{Z}$ ------------ ⍰

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit

$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ 0.53 A^o

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z} A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{Z^2}{n^2}$ ---------- ⍰ $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ ⍰

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2h^2}$ in the nth orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⍰

Above equation can be simplified as $En = -13.6\ \frac{z^2}{n^2} ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E. : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -** The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant**: -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.


5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials



INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ⍰

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

Log_e N = - λt + C, C – constant of integration


At time t = 0, N = N_o

We get $log_e N_o$ = e

log_e N = - λt + $log_e N_o$

log_e N - $log_e N_o$ = - λt

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ N = $N_o\ e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD Junior inter

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At² + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At² + Bt + C according to principle of Homogeneity

[V] = [At²] = [Bt] = [C]

[V] = [At²] ⇒ LT^{-1}

LT^{-1} = [A].T² ⇒ [A] = LT^{-3}

So, unit of A is ms^{-3} similarly

And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10⁸

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57×10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m} \times 100 = 2\%$

$\frac{\Delta v}{v} \times 100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$

$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

(v) = $\frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{sin\ \theta}{cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3\ |\bar{Q}| = 5, Q = 60^o$

Magnitude of resultant

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\ cos\theta}$


R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\ cos60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36 + 64 + 576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7\ \ |\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2 + Q^2 + 2PQcos\theta}$

R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24cos90^0}$

R = $\sqrt{625}$

R = 25 units

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

టేక్మాల్: మండల పరిధిలోని కాదులూర్ గ్రామంలో 573 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను శుక్రవారం వేశారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి అశోక్‌కుమార్ సందర్శించారు. పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంబర్‌వన్ గుర్తింపు రావాలి



చెత్త బుట్టలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ : పట్టణంలోని ఆయా వార్డుల్లో చెత్త బుట్టలను పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని 2,10,22, 25వార్డుల్లో మహిళలకు చెత్తబుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో తడి, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళలు తడి, పొడి చెత్తను వేరు చేసి బుట్టల్లో వేయాలని మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. మెదక్ మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంబర్ వన్‌గా గుర్తింపు రావాలని అన్నారు. అనంతరం 2వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ మహిళలకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసాద్‌రావు, కౌన్సిలర్ ఏనుగుల యశోద, ఐతారం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు



ఐడీఎస్ఎంటీ ప్రాంతాన్ని సందర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ :మున్సిపాలిటీ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ హెచ్చరించారు. మెదక్ పట్టణంలోని ఐడీఎస్ ఎంటీ పరిధిలో ఉన్న మున్సిపల్ స్థలాల్లో ఎవరో కబ్జా చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ దృష్టికి రాగా, వెంటనే స్పందించిన చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఐడీఎస్ఎంటీ ప్రాంతాన్ని సందర్శించారు. ఐడీఎస్ఎంటీలో ఉన్న స్థలాలు మున్సిపాలిటీకి చెందినవని తెలిపారు. సర్వే నంబర్ 358లో ఉన్న స్థలాన్ని కొంత మంది లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. అయితే ఆ ప్రాంతంలో ఉన్న స్థలాలు రాములు అనే వ్యక్తిపై 1బీఫాంలో వస్తున్నాయని తెలిపారు. దీంతో ఆయన తన స్థలమని ఆ ప్రాంతమంతా చదును చేస్తున్నాడని అన్నారు అయితే ఐడీఎస్ఎంటీ ప్రాంతమంతా మెదక్ మున్సిపాలిటీకి చెందినదని చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, వైస్ చైర్మన్ రాగి అశోక్, సిబ్బంది ఉన్నారు.

నేడు డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు

చిన్నశంకరంపేట:డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండలంలో నిర్వహించడానికి టీఆర్ఎస్ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నశంకరంపేట గ్రామ శివారులోని అనంతపద్మనాభస్వామి గుట్ట వద్ద నిర్వహించే డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని వేద పండితుల ఆశీర్వాదాన్ని తీసుకోనున్నారు. చేగుంట నుంచి చిన్నశంకరంపేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. అనంతపద్మనాభస్వామి గుట్టపై కేకును కట్ చేసి అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏర్పాట్ల పనులను రామాయంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు, సర్పంచ్‌లు కుమార్‌గౌడ్, సాన సత్యనారాయణలు పర్యవేక్షిస్తున్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కటౌంట్లను ఏర్పాటు చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- టేక్మాల్‌లో రూ. 1.35కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- రవాణ వ్యవస్థ బాగుంటేనే మారుమూల తండాలు అభివృద్ధి
- తండాల అభివృద్ధికే అధిక ప్రాధాన్యం
- 'డబుల్' ఇండ్లకు ప్రతిపాదనలు పంపాలని తహసీల్దార్‌కు ఆదేశం
- వేల్పుగొండలో ఆరోగ్య ఉపకేంద్రం

ఎన్‌సీడీ వైద్యశిబిరాన్ని పారంభించిన ఎమ్మెల్యే


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూమోహన్

టేక్మాల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందుకోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ పేర్కొన్నారు. టేక్మాల్‌లోని తండాలు, గ్రామాల్లో రూ. 1.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. అచ్చుపల్లిలోని చంద్రు తండాకు తారు రోడ్డుకు రూ. 41 లక్షలు, ఎల్లుపేటలోని దండువానికుంట తండా రోడ్డుకు రూ. 25లక్షలు, షాబాద్‌తండా రోడ్డుకు రూ.25 లక్షలు, నల్లకుంట తండా రోడ్డు పనులకు రూ. 28లక్షలు, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో వంటగదికి రూ. 2లక్షలతో శంకుస్థాపనలు చేశారు. వేల్పుగొండలో రూ.14 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే బాబూమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రవాణ వ్యవస్థ బాగుండాలన్నారు. అందులో భాగంగానే తండాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించడానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందుకోసం అవసరమైన నిధులను కేటాయిస్తుందని చెప్పారు. జగదాంభ ఆలయం అసంపూర్తిగా ఉందని, దీనికి ప్రభుత్వం తరపున సహాయాన్ని అందించాలని చంద్రుతండా వాసులు కోరారు. వెంటనే సబంధిత శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. స్థానికులు రూ.50 వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని, మరో రూ.1.5లక్షలు చెల్లిస్తే ఆలయాల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల అచ్చన్నపల్లిలో నిర్మించిన ఎత్తిపోత పథకం కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్ అవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అచ్చన్నపల్లి గ్రామంతోపాటు, తండా వాసులు డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం దరఖాస్తులు సమర్పించడంతో వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రదీప్‌ను ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాలు, తండాల్లో అవసరమైన సీసీ రోడ్ల కోసం రూ. 8 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ జగదీశ్వర్, ఏఈ కృష్ణ, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ యూసూఫ్, ప్రజాప్రతినిధులు పుష్ప మ్మ, శ్రీనివాస్‌రెడ్డి, పౌలు, వరలక్ష్మి, వసంత, సిద్ధయ్య, మొగులాగౌడ్ తదితరులు ఉన్నారు.


ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజల ముంగిట్లోకి వైద్యసేవలు: ఎమ్మెల్యే

ప్రజల ముంగిట్లోకి వైద్యసేవలను అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బాబూమోహన్ అన్నారు. అనంతరం ఆరోగ్య తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసంక్రమిత వాధ్యుల (ఎన్‌సీడీ) నిర్ధారణ కోసం ఏర్పాటుచేసిన శిబిరాన్ని జిల్లాలో ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వ్యాధులు సోకినప్పుడు ప్రైవేటు దవాఖానలను ఆశ్రయించకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్యసేవలను అందించడానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వేల్పుగొండలో ఆరోగ్య ఉపకేంద్రానికి నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అన్ని రకాల వ్యాధులకు, అత్యవసర సమయాల్లో అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. అకాల మరణం పొందుతున్నారని, వాటిని ముందుగానే గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో పైలెట్ ప్రాజెక్టు చేపట్టిందని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరావు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలో 19 జిల్లాలను ఎంపిక చేసిందని అందులో మెదక్ జిల్లా ఒకటన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా జిల్లాలో ఎన్‌సీడీ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ముందుగానే వ్యాధులను గుర్తించి వాటికి సకాలంలో చికిత్స తీసుకుంటే అకాల మరణాలనుంచి తప్పించుకోవచ్చన్నారు. అనంతరం వైద్యాధికారి ఎమ్మెల్యేకు వైద్యపరీక్షలు చేసి బీపీ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి ఈర్షద్, వైద్యసిబ్బంది, నాయకులు వీరప్పు, శ్రీధర్, జైపాల్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, బసంతరావు, రాజయ్య, నారాయణ, సుధాకర్, మాణిక్యం, సాయి తదితరులు ఉన్నారు.

అవుట్‌సోర్సింగ్‌కు మార్చడంపై హర్షం

మెదక్ కలెక్టరేట్ : సర్వశిక్షా అభియాన్ పథకంలో భాగంగా మండల వనరుల కేంద్రాల్లో డాటాఎంట్రీ ఆపరేటర్లు , మెనెంజర్లుగా పనిచేస్తున్నా వారిని కాంట్రాక్ట్ పద్ధతి నుంచి అవుట్ సోర్సింగ్ పద్ధతికి మార్చడం పట్ల డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెనెంజర్ల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎజెన్సీల ద్వారా కంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయడం వల్ల ఈఎస్‌ఐ, పీఎఫ్ డబ్బులు ఎజెన్సీలు కాజేశాయి. దీంతో డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెనెంజర్లు ఆర్థికంగా నష్టపోయారు. అన్ని జిల్లాల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతి కొనసాగుతుండడంతో ఈవిషయాన్ని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పి సరోత్తం రెడ్డి ద్వారా సర్వశిక్షా ఎస్‌పీడీ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్య పరిష్కారానికి కృషి చేశారని ఈసందర్భంగా సర్వశిక్షా అభియాన్ ఎస్‌పీడీ, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సరోత్తంరెడ్డిలకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెనెంజర్‌ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, బుచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నర్సాపూర్ రూరల్ : విష ఆహారం తిని మహిళ మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలం రుస్తుంపేట్‌లో చోటుచేసుకుంది. ఎస్‌ఐ వెంకటరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రుస్తుంపేట్ గ్రామానికి చెందిన కవిత(23) అనే మహిళ వారం రోజుల క్రిందట పొలానికి పురుగుల మందు చల్లి చేతులు కడుకోకుండానే భోజనం చేయడంతో వాంతులు అయ్యాయి. ఇది గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటీన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానాకు తీసుకెళ్లారు. వారం రోజుల నుంచి చికిత్స పొందుతున్న కవిత ఆరోగ్యం విషమించడంతో గాంధీకి తరలించారు. గాంధీలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించింది. కవిత మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

పూరి గుడిసె దగ్ధం



చిన్నశంకరంపేట : ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకుని దగ్ధమై సుమారు రూ.లక్ష ఆస్తినష్టం జరిగిన సంఘటన మండల పరిధిలోని టి మాందాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. టి మాందాపూర్‌కు చెందిన పుట్టి యాదమ్మ గుడిసెకు నిప్పంటుకుని ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. విషయాన్ని చుట్టు పక్కల వారు గమనించి రామాయంపేట, మెదక్, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. రూ.20 వేల నగదు, అద్దతులం బంగారు కమ్మలు, మూడు క్వింటాళ్ళ బియ్యం, బట్టలు, వంట సామాన్లు, విలువైన కాగితాలు కాలి బూడిదయ్యాయి.ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సర్పంచ్ సిద్దాగౌడ్ విజ్ఞప్తి చేశారు.

నేరాలకు తావివ్వొద్దు..


రంగాచారి

చేగుంట : హింసకు తావులేకుండా భారత్‌స్వాభిమాన్ సంస్థ పనిచేస్తుందని ఆ సంస్థ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ రంగాచారి పేర్కొన్నారు. భారత్ స్వాభిమాన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ యోగా ద్వా రా సంపూర్ణఆరోగ్యం, ఆత్మగౌరవంగా జీవించేందుకు భారత్‌స్వాభిమాన్ సంస్థ కృషి చేస్తుందన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌తో పాటు పలు పట్టణ ర్యాలీలు చేప ట్టి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. పరిపాలన విభాగం, న్యాయవ్యవస్థ, చట్టసభలు, మీడియా బలమైన మూలస్తంబాలు అ ని పేర్కొన్నారు. దేశాన్ని రక్షించుకోవాలని స్వాభిమానంతో గర్వంగా జీవించే శక్తివంతమైన దేశంగా తీర్చిదిదలనే కృషిచేస్తున్న సంస్థలో భాగస్వాములుగా కావాలని రంగాచారి కోరారు.

8న జాబ్‌మేళా


శ్రీహరి

రామాయంపేట: నిరుద్యోగ యువతీ,యువకులకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్తంగా నిర్వహించే ఉద్యోగమేళాకు అర్హులైన నిరుద్యోగులు హాజరుకావాలని మెదక్ జాబ్ రీసోర్సుపర్సన్ శ్రీహరి తెలిపాడు. శుక్రవారం రామాయంపేటలోని వెలుగు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి కోసం చేపట్టే శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఇంగ్లిష్ వర్క్ రీడ్‌నెస్, కంప్యూటర్ మెదక్‌లో జరిగే శిక్షణకు దరఖాస్తులను తీసుకుని ఈనెల 8వ తేదీన హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూలకు వచ్చేవారు తమ పదో తరగతి సర్టిఫికెట్లతో పాటు ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. అభ్యర్థుల వయస్సు 19నుంచి 26 సంవత్సరాల మధ్యన ఉండాలన్నారు. ఎంపికైనా అభ్యర్థులకు 90 రోజులు పాటు శిక్షణ ఉంటుందని శిక్షణా కాలంలో ఉచితంగా భోజన వసతితో పాటు రాత్రి పూట ఉండడానికి హాస్టల్ వసతిని కూడా ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు రేషన్‌కార్డు,ఆధార్‌కార్డు 4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,పూర్తి లగేజీతో 8వ తేదీన మెదక్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

గొల్లకుర్మల సంక్షేమానికి సర్కారు ప్రత్యేక శ్రద్ధ


మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు బాపు మలిశెట్టి

పెద్దశంకరంపేట : గొల్లకుర్మల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని సబ్సిడీపై గొర్రెకాపర్లకు గొర్రెలు అందించెందుకు ఒక్కయూనిట్‌కు రూ.97500 సబ్సిడీ అందజేస్తుందని ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందార్ల సహకార సంఘం చైర్మన్ బాపు మలిశెట్టి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మండల కుర్మసంఘం కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు.సబ్సిడీపై గొర్రెపిల్లలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 5వేల కోట్లతో పథకం ప్రారంభం చేశారని అవసరమైతే మరో 5వేల కోట్లు వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గొల్లకుర్మలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6లక్షల అందజేస్తుందన్నారు. సహకార సంఘం లబ్ధిదారులకు ప్రభుత్వం 75 శాతం సబ్సిడీపై రుణాలు అందజేసిందన్నారు. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డిల్లో ఇప్పటివరకు ప్రభుత్వం గొల్లకుర్మలకు 19,150 యూనిట్ల గొర్రెలను సబ్సిడీపై అందజేసిందన్నారు. పథకం ప్రారంభంలో కొంతమంది గొర్రెలు అమ్ముకున్నారని ప్రసుత్తం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో ఎవ్వరూ అమ్మటం లేదన్నారు. ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి ఆరోగ్యంగా ఉన్న గొర్రెలను తీసుకోచ్చి అందజేసిందన్నారు. దీంతో ఖేడ్ నియోజకవర్గంలో గొల్లకుర్మలకు ఇప్పటి వరకు 40 కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేశారని అవి నిర్మాణదశలో ఉన్నాయన్నారు. సంఘాల్లో పేర్లు ఉన్న గొల్లకుర్మలకు రూ.48వేల విలువ చేసే షెడ్డును ప్రభుత్వం ఉపాధిహమీ పథకం ద్వారా ఉచితంగా నిర్మిస్తుందన్నారు. గొర్రెలకు, మేకలకు 1962 మొబైల్‌నంబర్ ఏర్పాటుచేసి నియోజకవర్గానికి ఒక్కటి ఏర్పాటు చేశారని అవసరమున్న లబ్ధిదారుల వద్దకు మొబైల్‌వ్యాన్ వస్తుందన్నారు. దీంతోపాటు గొర్రెలకు ప్రభుత్వం ఇన్స్‌రెన్స్ సౌకర్యం కల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గీతాపారిశ్రామిక సహకార సంస్థ మాజీ చైర్మన్ రామాగౌడ్, మెదక్ జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు కోర మల్లయ్య, జిల్లా కుర్మ సంఘం ఉపాధ్యక్షుడు గోరుగంటి గంగారాం, ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఓం ప్రకాశ్, బాధ్యులు మందుల మల్లిఖార్జున్, శేఖర్, తదితరులున్నారు.

సమగ్ర అభివృద్ధి కోసం టీమాస్ పోరాటం

మెదక్ మున్సిపాలిటీ: సమగ్ర అభివృద్ధి కోసం టీమాస్ పోరాడుతుందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎ మల్లేశం అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్‌లో టీమాస్ ఆధ్వర్యంలో బస్తీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీమాస్ నాయకులు బస్వరాజ్, నీలంబాబు, షౌకత్, దుర్గయ్య, మల్లేశం, సిద్దిరాంలు ఉన్నారు.

తెగిన విద్యుత్ వైరు...తప్పిన ప్రమాదం


తెగిపడిన వైరు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: మండలంలోని తాతపాపన్‌పల్లిలో విద్యుత్ వైరు తెగిపడింది. స్తంబాలకు ఉన్న విద్యుత్ మేయిన్ వైరు శుక్రవారం కిందపడగా ఘటనా స్థలిలో ఎవ్వరు లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పినట్లైంది. స్థానికుల సమాచారం మేరకు విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునఃరుద్ధరించారు. ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అందని పౌష్టికాహారం..

వెల్దుర్తి: చిక్సితల కోసం ప్రభుత్వ దవాఖానకు వచ్చే గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం పూర్తిగా అందడంలేదు. వైద్య చిక్సితలకు ప్రతి సోమ, శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ప్రతి సోమ, శుక్రవారాల్లో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా దవాఖానకి వచ్చే వారికి భోజనంతో పాటు పాలు, గుడ్డును అందించాలి. కాని కొద్ది రోజులుగా అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు సరఫరా కాకపోవడంతో భోజనంతో పాటు గుడ్డును మాత్రమే అందిస్తున్నారు. సంబంధితశాఖ అధికారులు స్పందించి పాలను సరఫరా చేయాలని గర్భి

'ప్రగతి'సీమ

- అభివృద్ధి పథంలో మెదక్ జిల్లా
- రూ.1800 కోట్లతో నియోజకవర్గ ప్రగతి
- రూపు మారిన గ్రామీణ, పట్టణ రోడ్లు
- సర్కారు దవాఖానల్లో సేవలు మెరుగు
- వేగంగా రైల్వేలైన్ పనులు
- తుది దశకు మిషన్ భగీరథ పనులు
- త్వరలో కలెక్టరేట్ నిర్మాణానికి భూమిపూజ
- 'నమస్తే తెలంగాణ' ముఖాముఖిలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి
- నేడు ఆమె జన్మదినం





సబ్‌స్టేషన్ ప్రారంభం (ఫైల్)



సెంట్రల్ లైటింగ్ ప్రారంభం (ఫైల్)

మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: 'మెతుకు సీమ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నది.. కొత్త జిల్లా అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్నది.. మెదక్ నియోజకవర్గంలో రూ.1800 కోట్లతో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి' అని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడించారు. డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా 'నమస్తే తెలంగాణ' ప్రతినిధితో శుక్రవారం ముఖాముఖి మాట్లాడారు. మెదక్ నియోజకవర్గంలో రూ.816 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం, బీటీ రెన్యూవల్స్ పనులు సాగుతున్నాయని డిపూటటటటటీ స్పీకర్ చెప్పారు. పీఆర్ శాఖ ఆధ్వర్యంలో రూ.407 కోట్లతో 2712 పనులు మంజూరయ్యాయని, రూ.152 కోట్ల ఖర్చుతో 1400 పనులు పూర్తయినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.409 కోట్లతో 276 కి.మీ రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. మిషన్ కాకతీయలో మూడు విడతల్లో 390 కోట్లతో 1609 చెరువుల మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు. నాలుగో విడుతలో 151 చెరువులకు గాను రూ.25 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

మెదక్ జిల్లా కేంద్రంలోని వంద పడకల దవాఖానను రెండు వందల పడకలకు స్థాయి పెంచామన్నారు. ఈ దవాఖాన ఆవరణలోనే మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. డయాలసిస్ యూనిట్ మంజూరు చేయించామన్నారు. ఇప్పటికే దవాఖానలో ఐసీయూ యూనిట్ ఏర్పాటైందన్నారు. రామాయంపేటలో రూ.5 కోట్లతో దవాఖాన భవనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 25 వేల మెట్రిక్ టన్నుల గోదాంలను రూ.20 కోట్లతో నిర్మించామన్నారు. పాపన్నపేటలో మార్కెట్ యార్డును నిర్మిస్తున్నామన్నారు. నిజాంపేటలో సబ్ మార్కెట్ యార్డు నిర్మించినట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో 2500 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంచే విధంగా గోదాంలను నిర్మించినట్లు పేర్కొన్నారు. రూ.35 కోట్లతో 18 గ్రామ పంచాయతీ భవనాలు, 18 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించినట్లు వివరించారు. చిన్నశంకరంపేటలో కేవీకే (కృషి విజ్ఞాన్ కేంద్రం) మంజూరైందని, పర్యాటక ప్రాంతాలైన ఏడుపాయల, పోచారం అభయారణ్యం, ఖిల్లా, చర్చి అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 12 సబ్‌స్టేషన్ల నిర్మాణం కొనసాగుతుందన్నారు. అన్ని సబ్‌స్టేషన్లలో 5 ఎంఏ అదనపు ట్రాన్స్‌ఫార్మర్లలను బిగించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా నిరంతరాయంగా చేస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

తుది దశకు మిషన్ భగీరథ

రూ.820 కోట్లతో మిషన్ భగీరథ పనులు చేపట్టినట్లు.. త్వరలో ఇంటింటికీ నల్లా వచ్చే విధంగా చూస్తామని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. 90 శాతం మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ఏకైక మధ్య తరహా ప్రాజెక్టు ఘణపురం ప్రాజెక్టు ఆధునికీకరణ, ఎడమ, కుడి కాలువల సిమెంట్ లైనింగ్ నిర్మాణం, ప్రాజెక్టు ఎత్తు పెంపునకు ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందన్నారు. పనులు శరవేగంగా సాగుతున్నట్లు చెప్పారు. గుండు వాగు నిర్మాణ పనులు రూ.కోటి 50 లక్షలు, ఏటి కాలువ నిర్మాణ పనులు రూ.70 లక్షలతో నడుస్తున్నాయన్నారు. నియోజకవర్గానికి నాలుగు జాతీయ రహదారులు అనుసంధానం కానున్నట్లు తెలిపారు. మెదక్ మరింత అభివృద్ధి చెందుతుందని, జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు. హైదరాబాద్, మెదక్, బోధన్, వరంగల్ వరకు మెదక్, సిద్దిపేట, హసన్‌పర్తి వరకు, మెదక్-బొడ్మట్‌పల్లితో పాటు రింగు రోడ్డుల నిర్మాణం కానుందన్నారు. ఇప్పటికే వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయి స్వచ్ఛ మెదక్ జిల్లాగా ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు.

వేగంగా రైల్వేలైన్ నిర్మాణ పనులు

మెదక్-అక్కన్నపేట రైల్వేలైన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని డిప్యూటీ స్పీకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ఇప్పటికే భూసేకరణ పూర్తయిందన్నారు. ఈ ఏడాది చివరి వరకు మెదక్ ప్రజలకు రైలు కూత వినిపించనుంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మెదక్ ప్రజల కోరిక నెరవేరనుందన్నారు. మెదక్ నియోజకవర్గంలో పేదలకు దవాఖాన ఖర్చుల కింద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.7.5 కోట్లు సుమారు 3 వేల మందికి ఇప్పించామన్నారు. ఇందులో ఎల్వోసీలు ముందస్తు చికిత్స కోసం రూ.1.5 కోట్లు ఇప్పించినట్లు వెల్లడించారు.

త్వరలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటుకు స్థల సేకరణ

జిల్లా కేంద్రమైన మెదక్‌లో శాశ్వత సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటుకు స్థల సేకరణ కొనసాగుతుందని, త్వరలో నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నట్లు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సమీకృత కలెక్టరేట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



మెదక్‌లో ఐసీయూ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి (ఫైల్)

అభివృద్ధి చూసే టీఆర్ఎస్‌లో చేరికలు

అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్

టేక్మాల్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులయ్యే టీఆర్ఎస్‌లో చేరుతున్నారని అందోల్ ఎమ్మెల్యే డా.బాబూమోహన్ పేర్కొన్నారు. వేల్పుగొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు టీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్‌తో పాటు వేల్పుగొండ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, 25 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే బాబూమోహన్ కండువాలు కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం అభివృద్ధి పనులతో ముందుకు దూసుకెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సారథ్యంలో మరో 10 ఏండ్ల పాటు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలే పార్టీకి పట్టం కడుతాయన్నారు. కాంగ్రెస్ నుంచి రంజ, జైరాంనాయక్, మొత్యానాయక్, భీంలా, రామనాయక్, వాల్య తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్, జిల్లా నాయకుడు వీరప్ప, సర్పంచ్ పోలు, వరలక్ష్మి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే బాబూమోహన్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

హ్యాండ్‌బాల్ పోటీలకు సిద్ధం చేయాలి

కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి



సిద్దిపేట కలెక్టరేట్, నమస్తే తెలంగాణ: ఈనెల 18 నుంచి 23 వరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో 40వ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు స్వరం సిద్ధం చేయాలని కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఆర్వో చంద్రశేఖర్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బాలయ్య, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాలకు చెందిన 700 మంది క్రీడాకారులు సిద్దిపేటకు రానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిష్ఠాత్మకమైన జాతీయ స్థాయి హ్యాండ్ పోటీలు సిద్దిపేటలో నిర్వహించేందుకు అనువైన స్థానంగా గుర్తించడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని ఎలాంటి ఆటంకాలు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచనలు చేశారు. పోటీల నిర్వహణ బాధ్యతలను సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో విజయలక్ష్మి, డీఏవో వేణుమాధవ్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చరణ్‌దాస్, సిద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింగరావు చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేయాలని డీఆర్వోకు సూచించారు. క్రీడాకారులకు వసతులు సమకూర్చాలని క్రీడా అధికారి బాలయ్యను ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పవన్, జిల్లా జనరల్ సెక్రటరీ మల్లేశం, జిల్లా అడ్వైజర్ కనకయ్య, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

రూర్బన్ మిషన్‌తో గ్రామాలాభివృద్ధి

గజ్వేల్ రూరల్: రూర్బన్ మిషన్ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధితో సీఎం కలలను సాకారం చేయాలని రూర్బన్ మిషన్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి నర్సింలు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండల పరిషత్ కార్యాలయంలో రూర్బన్ మిషన్ ప్రణాళికలో అవసరమైన మార్పులు, చేర్పులను ఆయన మండలంలోని ఆయా శాఖల అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మోడల్ మండలంగా తయారు చేయడానికి గజ్వేల్ మండలం ఎంపికైందన్నారు. ఇప్పటి వరకు రూర్బన్ మిషన్ కోసం చేసిన ప్రణాళికలో ముఖ్యంగా అంగన్‌వాడీ, పాఠశాల విద్యలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాల్సిన అవసరముందన్నారు. పౌష్టికాహారంతో పాటు నవీన పద్ధతుల్లో అలంకరణ విద్యాబోధన, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ రూర్బన్ మిషన్ ద్వారా చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లో రహదారుల నవీకరణ, విద్యుత్ సదుపాయాలు, పారిశుద్ధ్యం చర్యలు పటిష్ఠంగా ఉండేందుకు ప్రణాళికలు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సుధాకర్, మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, ఎంపీడీవో దామోదర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ యాదయ్య పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారి నర్సింలు

జాతీయ రోడ్డు నిర్మాణం కోసం
రూ.444 కోట్లు మంజూరు
రోడ్డు నిర్మాణంతో సులభంగా ప్రయాణం

నాలుగు వరుసలు..

తీరనున్న వెతలు





జాతీయ రోడ్డుతో పూర్తిగా మారనున్న నర్సాపూర్ పట్టణ ముఖచిత్రం

నర్సాపూర్, నమస్తే తెలంగాణ : జాతీయ రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రూ.444 కోట్లతో బాలానగర్ నుంచి నర్సాపూర్ మీదుగా మెదక్ వరకు జాతీయ రోడ్డు నిర్మాణం కానున్నది. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతవాసులు ఎదురు చూస్తున్న రోడ్డు విస్తరణ కల నెరవేరబోతుంది. రోడ్డు నిర్మాణంతో మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని నర్సాపూర్, పటాన్ చెరు నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరనున్నది. రోడ్డు పూర్తయితే ఈ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోయి శర వేగంగా అభివృద్ధి చెందనుందని ఈ ప్రాంతవాసులు భావిస్తున్నారు. నర్సాపూర్ నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగించడానికి ఎంతో అనువుగా ఉంటుంది. కేవలం 40 నిమిషాల వ్యవధిలోనే హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగించవచ్చు. అలాగే నిత్యం జరుగుతున్న ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రయాణానికి సమయం కూడా ఆదా అవుతుంది.

నాలుగు వరుసలుగా మారనున్న నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డు



డివిజన్‌కు ప్రయోజనం...

రోడ్ల నిర్మాణం వల్ల నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్, కౌడిపల్లి, కొల్చారం మండలాలకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నది. మూడు మండలాల మీదుగా రోడ్లను నిర్మించనున్నారు. నర్సాపూర్ మండలంలోని కొండాపూర్, చిన్నచింతకుంట, పెద్దచింతకుంట, రెడ్డిపల్లి, కౌడిపల్లి మండలంలోని వెంకట్‌రావుపేట, తునికి, నాగ్సాన్‌పల్లి, ధర్మసాగర్, తిమ్మాపూర్, కంచన్‌పల్లి, కొల్చారం మండలంలోని కొల్చారం, రాంపూర్ తదితర గ్రామాల మీదుగా నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం జరుగనున్నది. దీంతో వివిధ గ్రామాల రూపు రేఖలు మారనున్నాయి.

సీఎం కేసీఆర్ కృషితో...

సీఎం కేసీఆర్ కృషితోపాటు మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారితో చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డును పట్టుబట్టి రూ.444 కోట్లు మంజూరు చేయించారు. పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. దుండిగల్ అవుటర్ రింగురోడ్డు నుంచి సుమారు 70 కిలోమీటర్ల రోడ్డును నాలుగు వరుసలుగా మొదటి దశలో నిర్మించనున్నారు.

ప్రమాదాలకు చెక్...

ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గుమ్మడిదల నుంచి నర్సాపూర్ వరకు, మండలంలోని పెద్దచింతకుంట నుంచి కౌడిపల్లి మండలం మొదలుకొని కొల్చారం మండలం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా వంకర టింకరగా ఉండడం వల్ల ప్రైవేటు వాహనాలతో పాటు ఆర్టీసీ వాహనాలు బోల్తాపడి తరచూ ప్రమాదాలు జరిగేవి. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయారు. మరెంతో మంది ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అంగవైకల్యం పొందారు. నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పూర్తయితే వంకరటింకరగా ఉన్న రోడ్లు పూర్తిగా కనుమరుగై ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రయాణాన్ని సుఖంగా చేయవచ్చు. అంతే కాకుండా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లడానికి, అటు జిల్లా కేంద్రం మెదక్ వెళ్లడానికి విలువైన సమయం వృథా కాకుండా ఆదా అవుతుంది.

వేల సంఖ్యలో రాకపోకలు...

రాష్ట్ర రాజధాని నుంచి జిన్నారం, నర్సాపూర్, కౌడిపల్లి, కొల్చారం మండలాలతో పాటు మెదక్‌కు వివిధ పనుల నిమిత్తం ప్రతి రోజు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు జిల్లా నుంచి ఉన్నత చదువులు చదువుకోవడానికి నగరానికి నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లడానికి ప్రస్తుతం గంటన్నర నుంచి రెండు గంటల వ్యవధి పడుతుంది. రోడ్డు నిర్మాణం పూర్తయితే 40 నిమిషాల నుంచి గంట సమయం పట్టే అవకాశం ఉంది.

భూముల ధరలకు రెక్కలు...


రెండు నాలుగు వరుసల రోడ్ల నిర్మాణంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా ఎంతో అభివృద్ధి చెందనున్నది. దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం, నర్సాపూర్, కౌడిపల్లి తదితర మండలాల్లోని భూముల ధరలు అమాంతంగా పెరిగిపోనున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఈ ప్రాంతం ఉండడంతో పాటు కాలుష్యరహిత ప్రాంతం కావడం వల్ల అక్కడ ఉండే వారు ఈ ప్రాంతంలో ఇండ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంది. ప్రజల నాడిని గ్రహించిన రియల్‌వ్యాపారులు పచ్చని పొలాల్లో వెంచర్లు చేస్తున్నారు.

పట్టణం లోపలి నుంచే రోడ్లు...

కాగా మంజూరైన జాతీయ రహదారులు నర్సాపూర్ పట్టణంలో నుంచి వెళ్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పలు మార్లు ప్రకటించారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

నర్సాపూర్

ఇసుక మాఫియాపై చర్యలకు వినతి



తహసీల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న శ్రీనివాస్

కొల్చారం: కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏను చంపిన ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సీఐటీయూ మండల ఇన్‌చార్జి లక్ష్మణ్ తహసీల్దార్ జి.రమేశ్‌కు శుక్రవారం మెమోరాండం అందజేశారు. వీఆర్‌ఏ సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా జూకల్ నియోజకవర్గం పిట్లం మండలం కంభాపూర్ శివారులోని కారెవాగు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను వీఆర్‌ఏ సాయిలు అడ్డుకోగా ట్రాక్టర్ డ్రైవర్ ఢీకొట్టి పథకం ప్రకారం చంపేశారన్నారు. ట్రాక్టర్ డ్రైవర్, ట్రాక్టర్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సత్తయ్య, అబ్బాస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట: అభాగ్యులకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేటకు చెందిన క్యాన్సర్ బాధితుడు క్యాసాని రాజు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషితో బాధితుడి ఆపరేషన్‌కు అవసరమైన రూ.2,50,000 ఎల్‌వోసీ మంజూరైంది. శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బాధితుడి తండ్రి క్యాసాని బాలేశ్‌కు ఎల్‌వోసీ అందజేశారు. ఈ చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ హరికృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బాలేశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో చంద్రశేఖర్

కౌడిపల్లి: ఉమ్మడి కౌడిపల్లి మండల టీపీటీఎఫ్ 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎంఈవో చంద్రశేఖర్ ఆవిష్కరించారు. శుక్రవారం కౌడిపల్లి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, దయాకర్, రమేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కల్పవృక్షం.. చాముండేశ్వరాలయం

- దినదినం.. అభివృద్ధి పథం
- కోరిన కోర్కెలు తీర్చే దైవంగా ప్రసిద్ధి
- నేటి నుంచి వార్షికోత్సవాలు



చాముండేశ్వరీ ఆలయం

చిలిపిచెడ్: మంజీరా నది తీరాన వెలసిన చాముండేశ్వరీ ఆలయం ఎంతో విశిష్టత కలిగినది. మంజీరా నది గలగలలు, ఇసుక తిన్నెల చుట్టూ పచ్చని చెట్లు, ప్రశాంత వాతావరణం, నిత్యం ధూపదీప నైవేద్యాలు, భక్తుల కుంకుమార్చనలు, ఒడిబియ్యంలతో ఆలయంలో ఆధ్యాత్మిక వెల్లివిరిస్తున్నది. ప్రత్యేక పర్వదినాల్లో విశిష్ట పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులోని మంజీరా నది తీరాన చాముండేశ్వరీ దేవాలయం భారతదేశంలోనే అతిపెద్ద రెండో ఆలయం. 1979లో అమ్మవారి భక్తుడు కుళాచార్య బ్రహ్మశ్రీ వెంకటరమణయ్య ఇక్కడ స్థలాన్ని శుద్ధి చేసి ఆలయ నిర్మాణానికి పునాది వేశారు. కరీంనగర్ జిల్లా



చాముండేశ్వరీ అమ్మవారు

ధర్మపురి నుంచి ఉత్తమ శిలలను తెప్పించి తమిళ శిల్ప కళాకారులతో 9 అడుగుల ఏకశిలా విగ్రహాన్ని తన పర్యవేక్షణలో చెక్కించారు. పద్దెనిమిది చేతులతో జ్వాలా కిరీటంతో వెలుగొందుతున్న అమ్మవారు ఆకర్షణీయంగా భక్తులకు కనువిందు చేస్తుంది. కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కల్పవృక్షంగా విరాజిల్లుతున్నది. సాధారణంగా దేవాలయం పూర్తిగా నిర్మించిన తర్వాత విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు. కానీ ఇక్కడ ఒక తిన్నెపై ప్రతిష్ఠించిన తర్వాత ఆలయం వసతులు, ఇతర సౌకర్యాలు కల్పించారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. అమ్మవారిని నిండు మనసుతో తలచుకొని మంజీరా నదిలో మునిగి తుడుచుకోకుండా అవే తడిబట్టలతో శక్తి కొలది ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పశ్చిమాభిముఖంగా ఉన్న అమ్మవారికి ఎదురుగా బ్రాహ్మి, వైష్ణవి, కాళీ దేవతా విగ్రహాలు కొలువుదీరాయి. గర్భగుడిలో అమ్మవారికి ఒక వైపు మహిషాసురుడు, మరోవైపు సింహం ముఖాకృతిలో కనిపిస్తాయి. దేవతలకు ప్రతి శుక్రవారం ఉదయం 5 గంటలకు జల అభిషేకం చేస్తారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజు, మూడు రోజుల పాటు జరిగే వార్షికోత్సవాల మొదటి రోజు కూడా ఉదయం 10 గంటలకు మంజీరా నీటితో అమ్మవారికి జల అభిషేకం నిర్వహిస్తారు. ఈ రెండు రోజుల్లోనూ వచ్చిన భక్తులందరికీ అభిషేకంలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తారు.

6 నుంచి వార్షికోత్సవాలు

పుష్యమాసం, బహుళ పంచమి నుంచి సప్తమి వరకు మూడు రోజులు వైభవంగా 35వ ఆలయ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు చాముండేశ్వరీ సేవా సమితి, శక్తి మండల సభ్యుడు నారాయణరెడ్డి, ప్రధాన పూజారి ప్రభాకర్‌శర్మ తెలిపారు. మొదటి రోజు అమ్మవారికి సంపూర్ణ మహాజలాభిషేకంతో వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. మూడు రోజుల పాటు ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు జపాలు, పారాయణాలు, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు మహాపూజ, మహానివేదన, హారతి, తీర్థప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరిది



కొల్చారం: నీళ్లు పోస్తున్న ఎంపీడీవో

కొల్చారం: మొక్కలను పెంచి పోషించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని కొల్చారం ఎంపీడీవో వామనరావు అన్నారు. శుక్రవారం గ్రీన్‌డేను పురస్కరించుకొని మండల కాంప్లెక్స్‌లోని మొక్కలకు నీటిని అందించారు. అలాగే మండలంలోని పలు గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వామనరావు మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం కార్యక్రమం ద్వారా పెద్ద మొక్కలను నాటిందన్నారు. వాటిని సంరక్షించడానికి ప్రతి శుక్రవారం నీటిని అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ గణేశ్‌రెడ్డి, ఈజీఎస్ ఈసీ భిక్షం, కంప్యూటర్ ఆపరేటర్ సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలిపిచెడ్: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, ఎంపీడీవో కరుణశీల పేర్కొన్నారు. గ్రీన్‌డే సందర్భంగా చిలిపిచెడ్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నాటిన మొక్కలకు శుక్రవారం నీళ్లు పోశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణం, పచ్చదనాన్ని పెంచడానికి ప్రభుత్వం హరితహారంలో మొక్కలు నాటించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాదత్, ఏపీవో శ్యాంకుమార్, సర్పంచ్ ల క్ష్మి, సీడీపీవో కనకదుర్గ, ఐకేపీ సీసీ పురుషోత్తం, నర్మద, కార్యదర్శులు నగేశ్, మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఫైజాబాద్‌కు చెందిన నర్సింహారెడ్డికి ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి శుక్రవారం రూ.40 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లలితమ్మధర్మారెడ్డి, శేఖమ్మనారాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

శివ్వంపేట: ఆరోగ్యకరమైన వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని.. మొక్కల ఎదుగుదలకు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ పేర్కొన్నారు. గోమారంలో శుక్రవారం గ్రీన్‌డే నిర్వహించారు. మొదటగా జడ్పీహైస్కూల్, గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పట్టారు. ఆ తర్వాత ఐహెచ్‌హెచ్‌ఎల్ కింద మరుగుదొడ్లు నిర్మించుకున్న 11 మంది లబ్ధిదారులకు రూ.12 వేల చొప్పున చెక్కులను నర్సాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, ఎంపీటీసీ లావణ్యరెడ్డిలతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ జిల్లా కో-ఆర్డినేటర్ సుధీర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చిలిపిచెడ్: మొక్కకు నీళ్లు పోస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో



శివ్వంపేట: మొక్కకు నీరు పోస్తున్న చంద్రాగౌడ్

అయుత ధర్మదీక్షకు తరలిరావాలి

కౌడిపల్లి: నూతన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిప అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ శ్రీశైలం చేతులమీదుగా సంబంధిత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 7న గజ్వేల్‌లో జరిగే ధర్మదీక్ష సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ యువసేన కార్యవర్గం

చిలిపిచెడ్: ముదిరాజ్ యువసేన సంఘం చిలిపిచెడ్ గ్రామాధ్యక్షుడిగా ఇటికెల రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం గ్రామంలో మండల అధ్యక్షుడు గొట్టం దశరథ్ ఆధ్వర్యంలో యువసేన సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కొన్యాల రవి, రెడ్డిపల్లి సుమన్, కర్రోల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా గొట్టం యాదగిరి, కార్యదర్శులుగా కృష్ణ, సుభాశ్, కోశాధికారిగా కొన్యాల భిక్షపతి, సభ్యులుగా జోగయ్య, దశరథ్, జూల యాదగిరి, కాల్ల రాజు, తలారి శ్రీనివాస్, గోపాల్, మహిందర్ తదితరులు ఎన్నికయ్యారు.

గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు

పెద్దశంకరంపేట: మండలం టెంకటి, బుజ్రాన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు గ్రామంలో తిరుగుతూ గ్రామాల్లో నెలకొన్న చెత్తా చెదారాన్ని తొలగించారు. గ్రామంలో ఉన్న రహదారులను శుభ్రం చేశారు. గ్రామంలో పరిశుభ్రత ఉంటే రోగాలు దరిచేరవని గ్రామస్తులకు, మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంలు విఠల్, రాములు, పోగ్రాం అధికారులు శ్రీశైలం, ప్రభాకర్, తదితరులున్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి



గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న వైద్యాధికారి శంకర్

పెద్దశంకరంపేట: ప్రభుత్వ దవఖానకు వచ్చే బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైల, వైద్యాధికారి శంకర్‌లు అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీ దవాఖాన ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భి ణులకు, బాలింతలకు భోజనం, గుడ్లతో పాటు పౌష్టి కాహారాన్ని అందజేశారు.

పరిశుభ్రతే అభివృద్ధికి తొలి మెట్టు

రేగోడ్: పరిశుభ్రతతోనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని మండల పరిధిలోని గజ్వాడ సర్పంచ్ కిషన్ అన్నారు. శుక్రవారం గజ్వాడలో నిర్వహించిన గ్రామసభకు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వల్ల ప్రజలు రోగాల భారిన పడ కుండ ఉంటారన్నారు. ప్రభుత్వ ం కేటాయించిన మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శిక్షకుడు శ్రీనివాస్, గ్రామకార్యదర్శి మౌనిక, ప్రజలు పాల్గొన్నారు.

మాడ్చెట్‌పల్లిలో పోలీసుల పల్లెనిద్ర

పెద్దశంకరంపేట: గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఏఎస్ఐ మోతీరాం నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాడ్చెట్‌పల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పోలీసులు గ్రామంలో నిద్రచేసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్,పోలీసులు పాల్గొన్నారు.

మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

పెద్దశంకరంపేటః మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పంచాయతీకార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా కె.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బి.నర్సింహులు, గౌరవ అధ్యక్షుడిగా విఠల్, ఉపాధ్యక్షుడిగా సవిత, కోశాధికారిగా కమలాబాయి, సంయుక్త కార్యదర్శిగా పోమ్యా, సలహదారులు గా అఖిల, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వైజ్యనాథ్, సభ్యులుగా పద్మారావు, నవీన్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నట్‌రాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మీ - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక- కాప్రా
టివోళి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్

సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

తూప్రాన్

ntnews.com ntmedak.com

వేసవికల్లా మిషన్ భగీరథ నీళ్లు

చేగుంట: వేసవికల్ల ఇంటింటికీ మిషన్‌భగీరథ తాగునీరు అందించాలని చేగుంట ఎంపీపీ అల్లిరమ పేర్కొన్నారు. శుక్రవారం చేగుంటలోని మండలపరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అల్లిరమ మాట్లాడుతూ వచ్చే వేసవికల్లా అన్ని గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీరు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఏఈ వెంకటేశ్ మాట్లాడుతూ చేగుంట,నార్సింగి రెండు మండలాల్లో ఇప్పట్టికీ పాత ట్యాంకులతో కలుపుకొని మొత్తం 108ట్యాంకుల ద్వారా గోదావరి నీళ్లను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కొన్నిగ్రామాల్లో ఇంకా పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైపులైన్ల పని పూర్తికాగానే డ్యామేజ్ అయిన రోడ్లను కూడాపూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపీవో ఆదినారాయణ మాట్లాడుతూ జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబం ఇంటింటికీ మరుడుదొడ్డితో పాటు ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని దీంతో భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. నార్సింగిలో ట్రాన్స్‌ఫార్మర్ల కోసం గత ఏడాది డీడీలు చెల్లించిన ఇప్పట్టి వరకు ట్రాన్స్‌ఫార్మర్లు రాలేదని మండల వైస్ ప్రెసిడెంట్ మల్లేశంగౌడ్ పేర్కొన్నారు. రేషన్‌షాపుల్లో వేలిముద్రలు రావడంలేదని, దీం తో రేషన్ బియ్యం తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నా రు. వేలి ముద్రలు రానివారికి ఒక శాతం మందికి వీ ఆర్‌వో ద్వారా పంపిణీ చేసేవిధంగా కృషి చేస్తామని తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు ఆకులమల్లేశంగౌడ్, జడ్పీటీసీ కర్ణశోభ రాణి,ఎంపీడీవో అనిల్‌కుమార్, చేగుంట,నార్సింగి తహసీల్దార్లు విజయలక్ష్మి, కె కృష్ణవేణి, ఎంపీటీసీలు సులోచన, పద్మ, బట్టి విజయలక్ష్మి,సత్యం, రాములు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోకని జగన్‌గౌడ్, నాయినిరాజ్‌గోపాల్,బెదరబోయిన నాగభూషణం, హోళియనాయక్, చెర్యాల జనార్ధన్‌రెడ్డి, తానీషా,కవితరెడ్యా, దాలే అంజమ్మ,ఆది సుజాత,అధికారులు ఈవోపీఆర్డీ ఉమాదేవి,సుదర్శన్,వెంకటేశ్,ఏవో యాదగిరి, మాధవి,ఐకేపీ ఏపీఎం లక్ష్మీనర్సమ్మ,ఐసీడీఎస్ లక్ష్మీనర్సమ్మ, పశు వైద్యాధికారి శ్రీనివాస్,పీహెచ్‌సీ డాక్టర్ వీనయ్‌కుమార్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్


హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్ – 9985099418
2. రామాయంపేట – 9440020503
3. చేగుంట – 7730058500
4. వెల్దుర్తి – 9908558556
5. రామాయంపేటరూరల్ –9440952406
6. మనోహరాబాద్ –9010734002

8న టీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశం


మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు

వెల్దుర్తి: ఈ నెల 8 సోమవారం టీఆర్‌ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలో సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వెల్దుర్తిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు టీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకులతో విస్తృత సమావేశం నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లేశం, నిరంజన్‌లు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి యాదగిరి

చేగుంట: ప్రతి రైతు విత్తనోత్పత్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి మండల వ్యవసాయ అధికారి ఎం యాదగిరి పేర్కొన్నారు. వల్లూర్‌లో విత్తనోత్పత్తి, సేంద్రియ ఎరువుల వాడకంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ధాన్యం వచ్చిన తరువాత రైతులు రైస్ మిల్లర్లకు అమ్మకుండా పక్క గ్రామల రైతులకు అమ్మడం వల్ల లాభసాటిగా ఉంటుందని యాదగిరి సూచించారు. ఈకార్యక్రమంలో ఆదర్శరైతు చిందం కుమార్,నీలకంఠం, నర్సింహులు, పల్లెబాగి నర్సింహులు,సిద్దిరాంలుతో పాటు రైతులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ కుటుంబాన్ని ఆదుకోవాలి


చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

వెల్దుర్తి: అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న వీఆర్‌ఏను ట్రాక్టర్‌తో తొక్కి చంపిన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు తిక్కల పోచయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వీఆర్‌ఏ సంఘం నాయకులు, వీఆర్‌ఏలతో కలిసి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి, పిట్లం మండలంలోని కాంబాపూర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా వీఆర్‌ఏ సాయిలు అడ్డుకోగా ట్రాక్టర్‌తో తొక్కిచంపిన విషయాన్ని గుర్తుచేశారు. సాయిలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం మండల అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి బాలు, నాయకులు నర్సింహులు, భిక్షపతి, శ్రీను, మల్లేశం, సావిత్రి, నర్సమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

అడవిపందుల దాడిలో చెరుకు పంట ధ్వంసం

రామాయంపేటరూరల్: అడవిపందుల దాడిలో చెరుకు పంట ధ్వంసమైన సంఘటన దంతెపల్లి గిరిజనతండాలో చోటుచేసుకుంది. బాధితుడు రైతు శంకర్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున అడవిపందులు గుంపులుగా వచ్చి చెరుకుపంటను ధ్వంసం చేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

'డబుల్' ఇండ్లకు స్థలం విరాళం

వెల్దుర్తి: ఇండ్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకగదుల ఇండ్ల నిర్మాణంకు స్థలాన్ని విరాళంగా ఇవ్వడం అభినందనీయమని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ రాజేశ్వరరావులు అన్నారు. వెల్దుర్తి–తూప్రాన్ రోడ్డు వెడల్పులో భాగంగా నెల్లూర్‌లో పలు ఇండ్లను కూల్చీవేయనున్నారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం లేకపోవడంతో గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి నర్సమ్మ, తంగెళ్లపల్లి మల్లారెడ్డిలు 241 సర్వేనంబర్‌లో 20 గుంటల భూమిని వారి వారసులు, కుటుంబ సభ్యులు అందరూ కలిసి ప్రభుత్వానికి అందిస్తున్నట్లు లిఖితపూర్వకంగా రాసి తహసీల్దార్‌కు అందజేశారు. స్థలాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చిన నర్సమ్మ, మల్లారెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, సిద్దిరాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, వీరారెడ్డి, యాదగిరి, నారాయణ రెడ్డి, రంగారెడ్డి, అంజిరెడ్డిలతో పాలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఉన్నారు.


తహసీల్దార్‌కు లిఖిత పూర్వక పత్రం అందజేస్తున్న దృశ్యం

లింగాకర్షకబుట్టలతో తెగుళ్ల నుంచి రక్షణ

వెల్దుర్తి: వరి, మక్కజోన్న పంటలలో లింగాకర్షకబుట్టల ఏర్పాటుతో పంటలను తెగుళ్ల నుంచి రక్షించవచ్చని ఏఈవోలు అజహార్, శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం వెల్దుర్తి శివారులో రైతు అముద ఆంజనేయులు మక్కజోన్న పంటలో ఏర్పాటు చేసిన లింగాకర్షకబుట్టలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, మక్కజోన్న పంటకు అధికంగా సోకే మొగిపురుగు, రెప్పపురుగుల నుంచి పంటలను రక్షించవచ్చన్నారు. ఈ బుట్టలను పంటకు కొద్ది ఎత్తులో ఏర్పాటు చేయాలని, పంట ఎదుగుతున్నప్పుడల్లా వాటిని పైకి జరుపాలన్నారు. ఈ లింగాకర్షకబుట్టలు వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, అవసరం ఉన్న రైతులు కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.


పరిశీలిస్తున్న ఏఈవోలు అజహార్, శ్రీనివాస్‌లు

క్యాలెండర్ల ఆవిష్కరణ

రామాయంపేట: శుక్రవారం మండల కేంద్రంలోని ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట, నిజాంపేట మండలాల ఎస్టీయూ అధ్యక్ష,కార్యదర్శులు వినయ్ కుమా ర్,హరిప్రసాద్,శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రావు,ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి నవీన్‌రత్నాకర్ తదితరులున్నారు.

వెల్దుర్తి: టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌ను శుక్రవారం వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం శాఖ మండల అధ్యక్షుడు సంతోశ్‌కుమార్ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంకిషన్, ప్రధాన కార్యదర్శి సంతోశ్, నాయకులు ప్రతాప్‌సింగ్, అక్బర్, నర్సింహశర్మ, రామచందర్, కృష్ణలతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చేగుంటలో పీఆర్‌టీయూటీఎస్

చేగుంట: పీఆర్‌టీయూటీఎస్ ఉపాధ్యాయ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చేగుంట మండలశాఖా అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ అల్లిరమ,ఎంపీడీవో అనిల్‌కుమార్,తహసీల్దార్ విజయలక్ష్మి,ఎంఈవో యాదగిరి,ఉపాధ్యాయ సంఘం నాయకులు సుమతి,వసంత,నర్సింగరావు, సింహం,రాజేశ్,అక్బర్ తదితరులున్నారు.


వెల్దుర్తిలో టీపీటీఎఫ్


రామాయంపేటలో ఎస్టీయూ

నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

రామాయంపేట:రామాయంపేటలోని నడిమధ్యలో ఉన్న గాంధీ విగ్రహం పురాతనమైందని దాని స్థానంలో నూతనంగా మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే హైమద్ పేర్కొన్నారు.శుక్రవారం సర్పంచ్ పాతూరి ప్రభావతికి వినతిపత్రం సమర్పించి విలేకరులతో మాట్లాడారు. విగ్రహం పెచ్చులూడిపోతుందని నూతన విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట రొయ్యల పోచయ్య,శివ ఉన్నారు.

గాలికుంటు టీకాలు తప్పనిసరి

రామాయంపేటరూరల్: వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో అక్కన్నపేటతో పాటు ఝాన్సీలింగాపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈసందర్భంగా రామాయంపేట పశువైద్యాధికారి సుధాకర్‌దేశ్‌ముఖ్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో బర్రెలు, ఆవులు, మేకలతో పాటు ఆయా రకాల పశువులకు ఈ సీజన్‌లో సంభవించే గాలికుంటు వ్యాధికి నివారణ టీకాలను వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ టీకాలను వేయడం జరుతుందన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన


మొలకెత్తని పంటను పరిశీలిస్తున్న దృశం

రామాయంపేట: నిజాంపేటలోని చల్మెడలో నకిలీ విత్తనాలతో మొలకెత్తని పంటచేనును శుక్రవారం ఏఈవో శ్రీలత పరిశీలించారు. గ్రామానికి చెందిన బూరాని లక్ష్మీనారాగౌడ్ తమ పంటచేనులో జెనెక్స్ కంపెనీకి చెందిన విత్తనాలను విత్తుకున్నారు. నెలరోజులైనా పంట మొలకెత్తక పోవడంతో రైతులు తమకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పంటను పరిశీలించి అట్టి వివరాలను సమగ్రవంతంగా జిల్లా అధికారులకు రిపోర్ట్ చేయడం జరిగిందన్నారు. సంబంధిత శాఖ నుంచి ఆదేశాలు జారీచేసిన అనంతరం దుకాణాదారుడిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ

పాపన్నపేట : పాపన్నపేట పశువైద్యశాలను జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం రోజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించిన వివరాలను డాక్టర్ నాగార్జున పాటిల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాపన్నపేటలోని పాతూర్ వాడకు వెళ్ళి ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్సిడీపై అందించిన గొర్రెలను పరిశీలించి ఎన్ని యూనిట్లు మంజూరయ్యాయి. ఎన్ని యూనిట్లు వచ్చాయి. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిబ్బంది అవుసుల ప్రభాకర్, గోపాల్ ఉన్నారు.

అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

చిన్నశంకరంపేట: గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారాన్ని అందించాలని ఏఎస్‌ఐ పోచయ్య సూచించారు. గురువారం రాత్రి మండల పరిధిలోని ఖాజాపూర్‌లో గ్రామ రక్షక దళ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ పోచయ్య మాట్లాడుతూ రాత్రి సమయాల్లో గ్రామ రక్షక దళ సభ్యులు గస్తీ తిరగాలన్నారు.

టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల కార్యవర్గం ఎన్నిక



రమేశ్



శ్రీనివాస్

టేక్మాల్: తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ మండల శాఖ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ లను జిల్లా అధ్యక్షుడు దేవరాజ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేస్తున్న ఉపాధ్యాయులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ : టీపీటీఎఫ్ క్యాలెండర్ డైరీల ఆవిష్కరణ కార్యక్రమం తూప్రాన్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మనోరాబాద్ మండలాల టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, నర్సింహారావు, పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మనోహరాబాద్ : మండలం జీడిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం ఉదయం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కంటి వైద్యుడు రమేశ్ తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయనున్నట్లు తెలిపారు. జీడిపల్లి ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు.

విద్యార్థులకు అవగాహన

మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలం కూచారం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన స్మార్ట్ విజన్ స ంస్థ సభ్యులు శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఉన్నత చదువు, చేరుకోవాల్సిన గమ్యం అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కుర్మలు

పెద్దశంకరంపేట : గొల్లకుర్మలను ఆర్థికంగా ఆదుకునేందుకు గొర్రెలను అందజేస్తున్న సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని కుర్మలు పాలాభిషేకం చేశారు. శుక్రవారం స్థానిక రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మండలంలోని కుర్మలు సమావేశమై ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ గొల్లకుర్మల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘం చైర్మన్ బాపు మలిశెట్టి రాష్ట్ర గీతపారిశ్రామిక సహకార సంస్థ మాజీ చైర్మన్ విగ్రాం రామాగౌడ్, మెదక్ జిల్లా కుర్మసంఘం అధ్యక్షుడు కోర మల్లయ్య, జిల్లా కుర్మ సంఘం ఉపాధ్యక్షుడు గోరుగంటి గంగారాం, జిల్లా బాద్యులు ఓం ప్రకాశ్, బాద్యులు మందుల మల్లిఖార్జున్, కుర్మ సంఘం భాద్యులు రోషయ్య, శేఖర్, కుర్మ సాయిలు, మల్లేశం, బీరప్ప, శంకరయ్య, బేతయ్య, తదితరులున్నారు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌కుమార్



నూతన అధ్యక్షుడితో న్యాయవాదులు

మెదక్, నమస్తే తెలంగాణ : మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. గత సంవత్సరం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రవీందర్, లక్ష్మణ్‌కుమార్‌లు ఎన్నికలలో పోటీ పడగా ఇద్దరికి ఓట్లు సమానం రాగా టాస్ ద్వారా రవీందర్ ఎన్నికయ్యారు. చెరో సంవత్సరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉండగా రవీందర్ 2017 సంవత్సారనికి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. సంవత్సర కాలం పూర్తికావడంతో శుక్రవారం లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ప్రతాప్‌రెడ్డి, పోచయ్య, జనార్దన్‌రెడి, సుబాష్‌చంద్రగౌడ్, సిద్ధిరాములు, ఫజల్, యువ న్యాయవాదులు జీవన్‌రావు, రాజారామ్, సంతోష్‌రెడ్డి తదితర న్యాయవాదులు లక్ష్మణ్‌కుమార్‌ను అభినందించారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



హవేళిఘణపూర్ టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

హవేళిఘణపూర్: మండల పరిధిలోని రాజ్‌పేట గ్రామ జడ్పీహైస్కూల్‌లో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను మెదక్ జిల్లా అధ్యక్షుడు కాముని రమేశ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ం ప్రవీణ్, మండల అధ్యక్షుడు కిషన్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పాపన్నపేట: టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పాపన్నపేట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో టీటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శశికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకళ, ఉపాధ్యాయులు అంజాగౌడ్, రమేశ్‌చౌదరి, పద్మ, శ్రీధర్‌రెడ్డి, రాజ్, రాజ్ కుమార్, అశోక్, దర్శన్, భాస్కర్‌రెడ్డి, వీరేశం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

మరుగుదొడ్డిని వినియోగించుకోవాలి

అల్లాదుర్గం:నిర్మించుకన్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వాడుకలోకి తీసుకురావాలని డీఆర్పీలు సాగరిక,రామలక్ష్మి సూచించారు.మండల పరిధిలోని కాయిదంపల్లిలో శుక్రవారం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మురుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు వాటిని వినియోగిస్తున్నారా,లేదా తిరిగి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేశ్,ఐకేపీ సీసీ ఇందిర పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట: నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ఎంపీడీవో బాల సూచించారు. శుక్రవారం మంల పరిధిలోని ఎస్.కొండాపూర్‌లో సర్పంచ్ కిష్టమ్మ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాల మాట్లాడుతూ మరుగుదొడ్లను వినియోగించుకోకుంటే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నిలిపివేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డీ కోటిలింగం, సిద్ధిరాంలు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తూప్రాన్ బ్రిడ్జి పనులు ప్రారంభం

తూప్రాన్, నమస్తేతెలంగాణ : స్థానిక ప్రజా ప్రతినిధుల డిమాండ్‌కు జీఎమ్మార్ సంస్థ ఎట్ట కేలకు దిగొచ్చింది. తూప్రాన్ శివారులోని నాగుపల్లి చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మాణం కోసంరూ. 35 కోట్ల 35 లక్షల రూపాయలతో మంజూరైన నిర్మాణ పనులు ప్రారంభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేయడంతో శుక్రవారం జీఎమ్మార్ సంస్థ పనులు ప్రారంభించింది. దీంతో స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరువతో మంజూరైన నిధులతో ప్రారంభమైన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

వీఆర్‌ఏలపై దాడులను అరికట్టాలి

రేగోడ్: వీఆర్‌ఏలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకోవాలని మండల రెవెన్యూ సహాయకులు కోరారు. కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏను హతమార్చిన ఘటనపై నిరసిస్తూ శుక్రవారం రేగోడ్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్న వీఆర్‌ఏలపై ఇలాంటి దారుణ చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా ఖండించారు. దాడిలో మృతి చెందిన వీఆర్‌ఏ సాయిలు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అమృత్, ఏసయ్య, ప్రకాశ్, వీఆర్‌ఓ జహీరొద్దీన్, గ్రామకార్యదర్శి రాములు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

వాహన చట్టం సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న టీఎంయూ నాయకులు

మెదక్, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభు త్వం మోటారు వాహనచట్టం(సవరణ) బిల్లు-2017 ఆ మోదింపజేస్తూ ఆర్టీసీని విచ్ఛిన్నం చేయాలని భావిస్తుందని టీఎంయూ రాష్ట్రకార్యదర్శు లు ఎం ఆర్కె రావు,శాఖయ్యలు మండిపడ్డారు. వాహన చట్ట సవరణ నిరసిస్తూ శుక్రవారం మెదక్ బస్ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కాంట్రాక్టులను (ప్రైవేట్ బస్సుల) రవాణ వ్యవస్థను నిర్మూలించాలని చూడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టీసీ హక్కులను కాలరాసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఈ ధర్నాలో టీఎంయూ డివిజనల్ కార్యనిర్వహక అధ్యక్షుడు బోస్, జోనల్ సహకార్యదర్శి సుబ్బారావు, డిపో కార్యదర్శి మొగులయ్య, బీఎన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీ కార్యాలయం ముట్టడి

మెదక్ మున్సిపాలిటీ: ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలనే డిమాండ్‌తో శుక్రవారం మెదక్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులుమాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏబీసీడీలుగా వర్గీకరించి పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని పోరాటం చేస్తున్నామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ఆ హామిని ఇప్పటి వరకు నెరవేర్చలేదని ఆరోపించారు.

బాల కార్మికులను బడిలో చేర్చాలి

- నెలాఖరు వరకు ప్రత్యేక తనిఖీ
- రెండు బృందాల ఏర్పాటు
- బాలకార్మికుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్
- యజమానులకు జరిమానాలు
- ఆపరేషన్ స్మైల్ - 4 సమీక్షలో జేసీ నాగేశ్

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న బాల కార్మికులందరినీ బడిలో చేర్చేలా ప్రణాళికలు రూపొందించినట్లు జేసీ జి.నాగేశ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్ – 4పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఇటుక బట్టీలు, దుకాణాలు, మెకానిక్ షెడ్డుల్లో సుమారు 120 మంది వరకు బాల కార్మికులు పనిచేస్తున్నారని, వారందరినీ పాఠశాలల్లో చేర్చేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, స్పోర్ట్స్ అథారిటీ, బీసీ, ఎస్సీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మెదక్, తూప్రాన్ డివిజన్లలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వీధి బాలలు, భిక్షాటన చేసే బాలలు, బాల కార్మికులను గుర్తించి ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో చేర్చేలా చూడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇటుక బట్టీలు, హోటళ్లు, మెకానిక్ షెడ్లు, ఇతర వాణిజ్య సంస్థలపై అధికారుల బృదాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాలకార్మికులను పనిలో ఉంచుకున్న వారిని జిల్లా బాలల సంరక్షణ కమిటీ ముందు హాజరుపరచనున్నట్లు తెలిపారు. బాల కార్మికుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారిని బడిలో చేర్చేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలలతో పనిచేయిస్తే చట్ట ప్రకారం జరిమానాలు, జైలు శిక్ష విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాములు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జ్యోతిపద్మ, బీసీ సంక్షేమ అధికారి సుధాకర్, గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ, మైనార్టీ సంక్షేమ అధికారి శంకర్, జిల్లా వైద్యాధికారి డా.వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బీ ఎస్ఐ సత్యనారాయణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి రామకృష్ణ, ఐసీడీఎస్ సిబ్బంది గోపాల్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.


ఆపరేషన్ స్మైల్ –4 సమీక్షలో మాట్లాడుతున్న జేసీ నాగేశ్

రైతులకు మెరుగైన పరిహారం

గజ్వేల్, నమస్తే తెలంగాణ: భూ నిర్వాసితులకు ప్రభుత్వం మెరుగైన పరిహారం అందిస్తుందని ఆర్డీవో విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ నగరపంచాయతీ పరిధి క్యాసారంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణ భూసేకరణపై రైతులతో చర్చించారు. గ్రామానికి చెందిన 58 మంది రైతులకు 52 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. ఇందులో కొంత భాగం ఓపెన్, మరికొంత భాగం ఇన్‌వెల్ కాలువ తొవ్వుతున్నట్లు తెలిపారు. కొండపోచమ్మ నుంచి కాలువ ద్వారా వివిధ గ్రామాలకు సాగునీరు, మంచి నీటి సరఫరా చేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు.